మళ్లీ వచ్చింది .. పంజా విసిరింది

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆంధ్రా, తెలంగాణలలో తిరుగుతూ ముప్పుతిప్పలు పెడుతున్న పులి సోమవారం రాత్రి వేలేరుపాడు మండలంలోని కొత్తూరు అటవీ ప్రాంతంలోకి ప్రవేశించి. ఈ ఏడాది జులై నెలలో 13 రోజులు వేలేరుపాడు మండల అటవీ ప్రాంతంలో హడలెత్తించి వెళ్లిపోయింది. మళ్లీ ఇప్పుడు తిరిగి వచ్చి పంజా విసిరింది. కొత్తూరు గ్రామానికి 100 మీటర్ల దూరంలో పశువుల కొట్టంలో కరటం బ్రహ్మయ్యకు చెందిన ఓ ఆవు, రెండు దూడలను హతమార్చింది. గత నెలలో పోలవరం మండలంలో వెనుతిరిగి వేలేరుపాడు మండలంలోని పేరంటాలపల్లి వద్ద అక్టోబర్ 24న గోదావరి దాటి ఆపలి వైపున్న పోలవరం జిల్లా అటవీ ప్రాంతానికి చేరుకుంది. అక్కడి నుంచి సోమవారం రాత్రి గోదావరి దాటి ఇక్కడికి వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. నివాస ప్రాంతాల సమీపంలోకి రావడంతో ప్రజల్ని అటవీ శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. ప్రస్తుతం అది గుండ్ల మడుగు అటవీ ప్రాంతానికి సమీపంలో సంచరిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



పులి పాద ముద్ర

ప్రకృతి వైపరీత్యాల్లోనూ అద్భుత సేవలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: 'ప్రకృతి వైపరీత్యాల సమయాల్లోనూ జిల్లా యంత్రాంగం అద్భుతంగా పని చేసి నగరపాలిక, పురపాలిక, పరిషత్తు ఎన్నికలను విజయవంతం చేసింది. ఇదే స్ఫూర్తితో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి' అని కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో ఆర్వోలు, ఇతర ఎన్నికల సిబ్బందికి మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. జేసీ అభిషేక్ గౌడతో కలిసి కలెక్టర్ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం నామపత్రాల నుంచి తుది జాబితా, పోలింగ్, కౌంటింగ్, ఫలితాల వెల్లడి వరకు నిబంధనలన్నీ విధిగా పాటించాలన్నారు. మరో తుపాన్ పొంచి ఉన్నందున. . పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు గదులను అనువుగా ఉండేలా చూసుకోవాలని ఆమె దిశానిర్దేశం చేశారు. నూజివీడు సబ్ కలెక్టర్ బి.వినూత్న, జడ్పీ సీఈవో కృష్ణమోహన్, డీపీవో మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వెట్రిసెల్వి

హెచ్‌ఐవీ బాధితులకు సత్వర చికిత్స

పవరుపేట(ఏలూరు కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో హెచ్‌ఐవీ బాధితులను గుర్తించి సత్వర చికిత్స అందించాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో హెచ్‌ఐవీ నియంత్రణ, వైద్య సేవలపై మంగళవారం వైద్యారోగ్య శాఖాధికారులతో సమీక్షించి మాట్లాడారు. హెచ్‌ఐవీ వ్యాప్తి చెందే అవకాశమున్న ప్రాంతాల్లో వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారి వివరాలు సేకరించి, ఇతరులకు వ్యాప్తి చెందకుండా నివారించాలన్నారు. ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య వివరాలు సేకరించి, ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు. డీఎంహెచ్‌వో యు.శోభ, డీసీహెచ్ ఎస్ జేబీ కమల తదితరులు పాల్గొన్నారు.

మూర్తిరాజు సంస్మరణ సభలు రేపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: గాంధేయవాది, విద్యా ప్రదాత చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు వర్ధంతి సందర్భంగా గురువారం సంస్మరణ సభలు నిర్వహిస్తున్నట్లు సర్వోదయ మండలి ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. మూర్తిరాజు నెలకొల్పిన 68 విద్యా సంస్థల్లో కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆయన విగ్రహాల వద్ద శాంతి ప్రదర్శనలు చేపట్టనున్నట్లు ప్రసాదరాజు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సాగు కొంత.. ఆశయం కొండంత

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే

వేలేరుపాడు మండలం భూదేవిపేట గ్రామానికి చెందిన మహిళా రైతు అడపా లక్ష్మి కూరగాయల సాగుతో ఉపాధి పొందుతున్నారు. పంటను పండించి మార్కెట్ ధరలపై ఆధార పడకుండా కొత్త పుంతలు తొక్కుతున్నారు. మంచి లాభాలు వస్తుండటంతో ఇతర పంటలతోపాటు కూరగాయల సాగు ఎంచుకున్నారు. తమ ఇంటి వద్ద ఉన్న 10 సెంట్ల భూమిలో కూరగాయల సాగు చేస్తూ ప్రతి నెల రూ.8 వేల వరకు ఆదాయం పొందుతున్నారు. ప్రస్తుతం తోటకూర, గోంగూర, బీర, ఆనప, బెండ, పంకాయలను పండిస్తున్నారు. వచ్చిన ఉత్పత్తులను మార్కెట్‌లో అమ్మకుండా వారి సొంత కిరాణా దుకాణంలో విక్రయిస్తున్నారు. పక్కనే ఉన్న ఇంకో ఐదు సెంట్లలో మిర్చి నారు వేశారు. దీంతో కొంత వారి వ్యవసాయానికి వాడుకుని, ఇంకొంత పక్క రైతులకు విక్రయిస్తున్నారు. దీంతోపాటు మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని ఆమె భర్త అడపా నాగేశ్వరరావు సాగు చేస్తూ.. ఎకరానికి సుమారు 18 క్వింటాళ్ల దిగుబడి సాధిస్తున్నారు. పెట్టుబడి పోనూ ఎకరానికి సుమారు రూ.లక్ష మిగులుతుందని చెబుతున్నారు.



సాగు చేస్తున్న ఆకుకూరలు



తోటకూరను గ్రేడింగ్ చేస్తూ..

పెట్టుబడి రూ.5 వేలు

కూరగాయల విత్తనాలు, ఇతర ఖర్చుల కోసం రూ.5 వేలు ఖర్చు చేస్తున్నారు. విత్తనాలు విత్తిన తర్వాత 30 రోజులకు కూరగాయలు చేతికొస్తాయి. ఇలా నాలుగు నెలల వరకు ఉత్పత్తులు వస్తుంటాయి. నెలకు రూ.8 వేలు ఆదాయం చొప్పున నాలుగు నెలలకు రూ.32 వేల ఆదాయం రాగా.. అందులో పెట్టుబడి పోనూ రూ.27 వేలు లాభం వస్తుంది. తర్వాత మళ్లీ కొత్త విత్తనాలు నాటి సాగు చేస్తారు. ఈ విధంగా ఏడాది పొడవునా కూరగాయల సాగుతో ఉపాధి పొందుతున్నారు.



తాటాకు తెగులుతో నష్టం

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: వాతావరణ మార్పుల కారణంగా ఆక్వా చెరువుల్లో చేపలకు ఇటీవల తాటాకు తెగులు ఉద్ధృతమైంది. వ్యాధి ప్రభావంతో చేపలు మృత్యువాత పడుతున్నాయి. ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా తాటాకు తెగులుతో కలుగుతున్న నష్టాలను నివారించవచ్చని భీమవరానికి చెందిన ఆక్వా నిపుణుడు డాక్టర్ అడబాల గోపాలరావు సూచించారు.



శరీరంపై పుండు పడిన చేపలు

- బ్యాక్టీరియా ప్రభావంతో చేపలకు తాటాకు తెగులు సోకుతుంది. ఈ వ్యాధి సోకిన చేపల శరీరంపై తెల్లటి మచ్చలు, మొప్పలు కుళ్లి తాటాకు చివర ఎండినట్లుగా మారుతాయి. చేప శరీరంపై పుండ్లు ఏర్పడతాయి. ఈ వ్యాధి సోకిన వెంటనే తగిన చికిత్స అందించకుంటే చేపలు మృత్యువాత పడతాయి.
- చెరువు అడుగు భాగంలో మురుగు పేరుకుపోవడంతో నీటిలో అమ్మోనియం, నైట్రైట్ వంటి విషవాయువులు అత్యధికంగా ఉత్పత్తి కావడంతో నీటి నాణ్యత తగ్గుతుంది. చేపలు తీవ్ర ఒత్తిడికి గురవుతాయి.

నివారణ ఇలా..

నీటి నాణ్యత పెరిగేలా చర్యలు చేపట్టాలి. నిపుణుల సూచనల మేరకు మేతలో కలిపి తగిన వ్యాధి నిరోధక ఔషధాలు అందించాలి. చెరువులో నీటిని ల్యాబ్‌రేటరీలో పరీక్షించి తగిన శానిటైజర్‌ను నీటిలో చల్లాలి.

శుద్ధి చేసిన నీటినే..

ప్రస్తుత పరిస్థితుల్లో వరద ప్రభావంతో జలవనరులు కలుషితమయ్యాయి. కొన్ని రోజులు బయట నీరు తోడకుండా ఉండటమే మంచిది. బయట నీటిని చెరువుల్లోకి తోడాల్సి వస్తే రిజర్వు ట్యాంకులో నిలువ చేసి తగు ట్రీట్‌మెంట్ చేయాలి. అనంతరం ఆ నీటిని చెరువుల్లోకి తోడాలని గోపాలరావు సూచించారు.

ప్రశ్న: భారీ వర్షాలకు అరటి పంట తీవ్రంగా దెబ్బతింది. సస్యరక్షణ చర్యలు తెలపండి ?
- శేషగిరి, గోపాలపురం

సమాధానం: 75 శాతం వరకు పక్వానికి వచ్చిన అరటి తోటలోని నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపించేయాలి. ఆకులు, గెలలు బాగా తడిచేలా లీటరు నీటికి పొటాషియం నైట్రేట్ (13.0.45) 5 గ్రా., సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (0:0:52) 5 గ్రా., చొప్పున ఎరువులు కలిపి 3 రోజుల వ్యవధిలో 3 సార్లు ఒకదాని తర్వాత మరొకటి పిచికారీ చేయాలి. తర్వాత గెలలను ఎండిన అరటి ఆకులతో కప్పి 15 రోజుల తర్వాత విక్రయించుకోవాలి. నేలలో మొక్క చుట్టూ గాడిలో 100 గ్రా. యూరియా, 80 గ్రా. మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ వేయాలి. లేత గెలలపై కార్బండిజమ్ (1 గ్రా./లీటరు నీటిని) జిగురుతో కలిపి గెలలు తడిచేలా పిచికారీ చేయాలి.



డా.సీహెచ్ కిరణ్ కుమార్
ప్రధాన శాస్త్రవేత్త
కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం

ఉద్యాన విశ్వవిద్యాలయం న్యూస్‌టుడే

మీరూ అడగొచ్చు
✆ చరవాణి
73826 33692

కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో అనిశా దాడులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలోని కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయంలో అనిశా అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఓ గోదాము ఏర్పాటు చేసుకోవడానికి ఎన్‌ఓసీ ధ్రువపత్రానికి దరఖాస్తు చేసుకున్న మత్తే బాబి నుంచి ఇటీవల కార్యాలయ ఇంజినీర్ అందే సీతారామచంద్రమూర్తి రూ.30 వేలు లంచం తీసుకుంటూ అనిశాకు పట్టుబడిన విషయం విదితమే. ఆయన్ను అరెస్టు చేసి అనిశా న్యాయస్థానంలో హాజరుపరచగా పద్నాలుగు రోజుల రిమాండ్ విధించింది. ఆ అధికారి నివాసంలోనూ అధికారులు సోదాలు చేసి రూ.18,73,500, 11 కాసుల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. మరో అడుగు ముందుకేసి నగరంలోని కార్యాలయంలోనూ అనిశా డీఎస్పీ జీవీ కృష్ణారావు, సిబ్బందితో విస్తృత తనిఖీలు చేశారు. సీతారామచంద్రమూర్తి ఎన్ని ఎన్‌వోసీ ధ్రువపత్రాలు మంజూరు చేశారు? ఇతర కార్యకలాపాల దస్త్రాలను పరిశీలించారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని డీఎస్పీ కృష్ణారావు వెల్లడించారు.



ఆరా తీస్తున్న అనిశా డీఎస్పీ కృష్ణారావు

మద్ది క్షేత్రం జనసంద్రం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి క్షేత్రం మంగళవారం భక్తజన సంద్రమైంది. కార్తిక మాసం తొలి మంగళవారం కావడంతో వేలాదిగా భక్తులు పవనసుతుని దర్శనానికి తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో 108 ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టు వద్ద కార్తిక దీపాలు వెలిగించి మహిళలు పూజలు చేశారు. మంగళవారం ఒక్క రోజులో పూజా టిక్కెట్లు, విరాళాలు, ప్రసాదాల ద్వారా రూ.5.94 లక్షల ఆదాయం సమకూరిందని ఈవో ఆర్.వి.చందన తెలిపారు. గురవాయిగూడెం గ్రామస్థులు ఉచిత అన్నసమారాధన నిర్వహించారు.

యాజమాన్య పద్ధతులతో మొక్కజొన్నలో నాణ్యమైన దిగుబడి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో మొక్కజొన్న పంట సాగు చేసే రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించి నాణ్యమైన దిగుబడులు సాధించుకోవాలని బుట్టాయగూడెం మండల వ్యవసాయాధికారిణి ఎంఆర్‌పీ ప్రియాంక సూచించారు. ప్రస్తుతం నీటి వసతి ఉంటుంది కాబట్టి విత్తుకోవడానికి అనుకూలమైన సమయం. వరి మాగాణుల్లో తోటలు వేసే రైతులు వచ్చే నెలలో కూడా విత్తుకోవచ్చు. రెండు మూడు దుక్కులు దున్నుకున్నాక ఆఖరి దుక్కులో అవసరమైనంత పశువుల ఎరువును వేసుకోవాలి. కత్తెర పురుగు, ఇతర పురుగులు ఆశించకుండా సయాంట్రనిలిప్రోల్, థయోమిథాక్సిమ్ మందును 4 నుంచి 6 ఎంఎల్, కిలో విత్తనానికి కలిపి శుద్ధి చేసుకోవాలి. బోదికి బోదికి 60 సెం.మీ, మొక్కకి మొక్కకి మధ్య 20 సెం.మీ దూరం పాటించాలి. కలుపు యాజమాన్యానికి ఎకరాకు అట్రాజన్ పిచికారీ చేసుకోవాలి. తప్పనిసరిగా గొర్రుతో అంతర కృషి చేయాలి. 100 కిలోల నత్రజని, 35 కిలోల భాస్వరం, 35 కిలోల పొటాష్ ఎకరాకు వేయాలి. 2 గ్రాముల జింక్‌సల్ఫేట్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే జింక్ లోపాన్ని అరికట్టవచ్చు. 6 నుంచి 8 వరకు నీటి తడులు ఇవ్వాలి. గులాబీ రంగు కాండం తొలుచు పురుగు ఆశించకుండా లింగార్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె వివరించారు.

రైతు సోదరులారా! క్వాలిటీ నర్సరీ వారి నాణ్యమైన హైబ్రీడ్ & E.C.T. మేలురకమైన కొబ్బరి మొక్కలు మరియు అన్నిరకముల పండ్ల మొక్కలు అన్ని సైజుల్లో లభించును.
క్వాలిటీ నర్సరీ
(ప్రొ॥ యం.ముక్తేశ్వరరావు)
B.O.: బోడసకుర్రు, సెల్: 98663 44582
B.O.: వేమగిరి, సెల్: 94410 90497
B.O.: ద్వారపూడి, సెల్: 94410 90552
H.O.: K.అగ్రహారం, అమలాపురం, E.G.Dt.,
Cell: 98481 36617, 94915 73475

తణుకు పురపాలక సంఘ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది. 9.11.2026.

తణుకు పురపాలక సంఘం పరిధిలోని సర్వే నెం. R.S.NO.S 475/1b, 473/1,2,3, 525/3, 523/1,2a,2b, 520/1, 521(p), తణుకు 91/2a, తణుకు వేమవరం, ప్రస్తుతము సాయి శ్వేత హాస్పిటల్ రోడ్డు నుండి నేషనల్ హైవే వరకు మరియు నేషనల్ హైవే నుండి కొండాలమ్మ పుంత రోడ్డు వరకు గల 40' అడుగుల మాస్టర్ రోడ్డు పోవు చున్నది, సదరు అనుమతి పొందిన మాస్టర్ ప్లాన్ G.O.MS.No.68, MA&UD, dt: 26-03-2026 లో మాస్టర్ ప్లాన్ రోడ్డును అభివృద్ధి పరచుటకు రోడ్డు అభివృద్ధి ప్రణాళిక (RDP) ను కొంపేటెంట్ అథారిటీ వారు RDP.నెం.08/2026/TNK/G1 ది.25.08.2026 ద్వారా అనుమతిని ఇచ్చియున్నారు. మరియు గౌరవ తణుకు మున్సిపల్ కౌన్సిల్ వారు సి.ఆర్.నెం.262.ది 15.10.2026 ద్వారా రోడ్డు విస్తరణ చేయుటకు ఆమోదం తెలిపియున్నారు.

అందుపై తణుకు నందు ప్రతిపాదిత రోడ్డు విస్తరణలో భాగముగా G.O.Ms. No.4, MA & UD డిపార్ట్‌మెంట్ Dt.09.01.2025 లో రూల్ నెం. XIV IN No.169(1) (C) ప్రకారము ఏమైనా క్లెయిమ్‌లు మరియు అభ్యంతరములు (objections) ఉన్న యెడల 7 రోజులలోపు పురపాలక సంఘ కార్యాలయమునకు తెలియజేయవలసిందిగా కోరడమైనది.

సం/- కమిషనరు, తణుకు పురపాలక సంఘము

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, లింగ్ రోడ్డు, విజయవాడ-520008
ఎపి, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **తేది 14.12.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది"** అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.**

ఇ-వేలం తేది & సమయం: 14.12.2026, ము॥ 02.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పాడిగింపుతో) | **ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 14.12.2026, ము॥ 12.00 గం॥ల లోపు**

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలానాలోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 14.12.2026, ము॥ 12.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి)	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
ఏలూరు బ్రాంచ్ ఋణగ్రహీత: శ్రీ కరిచర్ల రాంబాబు మరియు హామీదారు: శ్రీ కూనపరాజు వెంకట సుబ్బరాజు తేది 09.11.2026 నాటికి బకాయి మొత్తం: రూ. 1,69,21,329.67/- + వడ్డీ + ఇతర ఖర్చులు.	పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, గవరవరం గ్రామం, శనివారపుపేట గ్రామ పంచాయతీ, ఆర్ ఎస్ నెం. 43, 44/3, 44/3c, డోర్ నెం.15-133/1 దగ్గర విస్తీర్ణం 795.70 చ॥గ॥లలోని స్థలం (శ్రీ కరిచర్ల రాంబాబు పేరున గలదు. MODTD. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 1,64,58,000/-	రూ. 16,45,800/-

ఆస్తి తనిఖీ తేది & సమయం: 11.12.2026, ఉ॥ 11.00 గం॥ల నుండి ము॥ 4.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 100 లక్షల నుండి 500 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 1,00,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.

ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/eauction-psb, హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848/8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com / support.ebkray@procure247.com

తేది: 09.11.2026, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్స్‌డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం
ధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ నిరంజన్ దొర (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.88951 44004, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6(2), 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకుకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే"** మరియు **" అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ వెంకట సాయి ఈశ్వర పౌల్ట్రీస్, **ప్రొప్రయిటర్ : శ్రీమతి మూర్రెడ్డి దివ్య,** భర్త : ఎమ్. అనిల్ కుమార్, డోర్ నెం.1-5ఎ, భీమోలు గ్రామం, గోపాలపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా. **శ్రీ మూర్రెడ్డి అనిల్ కుమార్,** తండ్రి : ఎమ్. జగ్గారావు, డోర్ నెం.1-5ఎ, భీమోలు గ్రామం, గోపాలపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా. **శ్రీ తోట రామ చంద్రుడు,** తండ్రి : టి. సీతారామయ్య, డోర్ నెం.12-21, అశోక్ నగర్, పరింపూడి గ్రామం, కొయ్యలగూడెం మండలం, ఏలూరు జిల్లా. **శ్రీమతి ఎమ్. దివ్య,** భర్త : ఎమ్. అనిల్ కుమార్, డోర్ నెం.1-5ఎ, భీమోలు గ్రామం, గోపాలపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా. **శ్రీమతి తోట శైలజ,** భర్త : టి.రామచంద్రుడు, డోర్ నెం.12-21, అశోక్ నగర్, పరింపూడి గ్రామం, కొయ్యలగూడెం మండలం, ఏలూరు జిల్లా. **డిమాండ్ నోటీసు తేది: 01-03-2023**

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.01.03.2023 నాటికి **రూ.3,27,44,479/-**
ప్రస్తుత బకాయి మొత్తం : తేది.09-11-2026 నాటికి **రూ.3,16,09,272.41** పై + **తేది.10.11.2026** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూలు ఆస్తి వివరములు:

ఆస్తి-1: పశ్చిమ గోదావరి జిల్లా, పరింపూడి రెవెన్యూ గ్రామం, పోలవరం ఆర్ & బి రోడ్డు దగ్గర, ఆర్.ఎస్.నెం.541/1 లోని ఎ.2.72 సెంట్లు లేదా 13164.81 చ॥గ॥లు ఆర్.ఎస్.నెం.88/1 లోని ఎ.0.24 సెంట్లు లేదా 1161.61 చ॥గ॥లు, ఆర్.ఎస్.నెం.87 లోని ఎ.4.67 సెంట్లు లేదా 22602.79 చ॥గ॥లు, ఆర్.ఎస్.నెం.92 లోని ఎ.1.86 సెంట్లు లేదా 9002.39 చ॥గ॥లు, మొత్తం ఎ.9.49 సెంట్లు లేదా 45931.60 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం యావత్ ఆస్తి జంగారెడ్డిగూడెం ఎస్ఆర్ఓ, రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.3822/2015, తేది.23.03.2015 ప్రకారం శ్రీ తోట రామచంద్రుడు, తండ్రి : టి. సీతారామయ్య గారికి చెందినది. **హద్దులు: తూర్పు :** పాలి వీర రాఘవులు గారి భూమి, **దక్షిణం :** కడగట్ల మహాలక్ష్మి గారి భూమి, **పడమర :** కాలువ, **ఉత్తరం :** రోడ్డు.

రిజర్వు ధర : రూ.5,20,00,000/- ధరావత్తు : రూ.52,00,000/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

గమనిక: ఎస్ఎ నెం.493/2024ను ఋణగ్రహీత/హామీదారు డిఆర్‌టి, విశాఖపట్నంలో దాఖలు చేశారు, కానీ స్టే మంజూరు కాలేదు.

ఇ-వేలం తేదీ : 30-11-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:11-11-2026 నుండి 29-11-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయిండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు ఐదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-**